టీయూ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి : సీఎం

సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వీసీ

డిచ్‌పల్లి, అక్టోబర్ 22: టీయూ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని టీయూ వైస్‌చాన్స్‌లర్ టి.యాదగిరిరావుకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. టీయూ వీసీగా బాధ్యతలు స్వీకరించిన యాదగిరి రావు సీఎంను ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని, విద్యారంగంలో విశేషమైన అనుభవమున్న ఆచార్యులను యూనివర్సిటీలకు ఉపకులపతులుగా నియమిస్తున్నట్లు తెలిపారు. వారి వెంట ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad** agreed to accord Loan to **Bodigam Shravan Kumar** S/o Seetharam, Aged 41 Yrs, Occ:Business, R/o.H.No.9-6-117, Gajulpet,Nizamabad of Nizamabad (Dist) (Borrower/Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(5)days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

All the open plot No.(16A) admeasuring 523.00 Sq.Yds or 437.28 Sq.Mtrs as per Layout T.L.P.No.217/2015/HRO/H1 being part of the land comprised in Sy No. 90/p1, 91/p1, 91/p3, 92/p1, 95/p2, 96/p1 & 96/p2 of Khanapur Village Shivar, Mandal and District within the limits of Grampanchayat limits of Khanapur, under the jurisdiction of Regn. Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad. **Bounded by (within one Boundary) : North:** Plot No.(17A), **South:** Plot No.15A, **East:** 80'-0" wide Road, **West:** Plot No.22A

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist.Nizamabad** agreed to accord Loan to **Jevvaji Ballan Raj Goud** S/o Jevvaji Vasantha Goud, Age 44 Yrs, Occ:Business, R/o Flat No.206, Prashanthi nagar Homes, Sri Nagar Colony, Vinayak Nagar, Nizamabad Town and Dist (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(5) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY

The Existing Vaishnavi Rice Mill bearing G.P.No.(2-117/1) with Open place in Non Agriculture land lies in Survey No.290/E and NALA proceeding No.A2/1659/2017 admeasuring ACC Roofed build area 1600.00 Sq.fts and total site area 1936.00 Sq.Yds situated at Muchkur Village, Bheemgal Mandal, Nizamabad District, Regn.Sub District Bheemgal and Registration Dist Nizamabad. **Bounded as below. North :** Land of Godishela Bakkaiah,**South :** Land of Godishela Bakkaiah, **East :** Road, **West :** Land of Godishela Bakkaiah and substation

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad agreed to accord Loan to Borrower: **Malkadolla Janardhan** S/o Malkadolla Sailu, Age 38 Yrs, Occ:Business, R/o H.No.5-107, Amrad (V) Makloor (M) Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Malkadolla Swapna** (Co-Borrower). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **6 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The Existing Part of Open place bearing Part of G.P.No.7-43/1, admeasuring 228.50 Sq.Yds or 191.04 Sq.Mtrs., out of which total admeasuring 815.94 Sq.Yds, situated at Amrad Village Shivar, Mandal Makloor, Dist.Nizamabad within the limits of Gram Panchayat Amrad, under the jurisdiction of Regn.Dist Nizamabad and Regn.Sub Dist Nizamabad rural.
Bounded by : North:: Open place of Dubbaka Nagamani **South** :: House of Rampuram Chinna Gangaram **East** :: Road, **West** :: Open place of B.Pandu

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

కంఠేశ్వర్, అక్టోబర్ 22: జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్‌లో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్(సీఎస్‌సీ)లో ఆధార్ సేవా కేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎస్. కిరణ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మకరంద్, ఆర్డీవో రాజేంద్రకుమార్, తహసీల్దార్లు నాగార్జున (నార్త్), బాలరాజు (సౌత్), జిల్లా మేనేజర్ కార్తీక్, సీఎస్‌సీ జిల్లా మేనేజర్ గౌతం తదితరులు పాల్గొన్నారు.

చెరువులోకి వ్యర్థాలు చేరకుండా చర్యలు తీసుకోవాలి

వినతిపత్రం అందజేస్తున్న కాలూర్ వీడీసీ సభ్యులు

సారంగాపూర్, అక్టోబర్ 22 : తమ గ్రామ శివారులో ఉన్న రైస్‌మిల్లుల నుంచి బాయిల్డ్ వాటర్, వ్యర్థ పదార్థాలు చెరువులో చేరి నీరు కలుషితం అవుతోందని, నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం కాలూర్ వీడీసీ ప్రతినిధులు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శ్రావణి, తహసీల్దార్ అనిరుధ్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. వీడీసీ చైర్మన్ అగ్గు నారాయణ, క్యాషియర్ నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీ నారాయణ, మాదస్తు ప్రవీణ్, ధర్మారెడ్డి పాల్గొన్నారు.

బాలల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

కంఠేశ్వర్, అక్టోబర్ 22: బాలల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారిణి రసూల్ బీ, డీసీపీ బాసిల్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో జిల్లా సంక్షేమాధికారిణీ, డీసీపీ ఆధ్వర్యంలో మంగళవారం బాలల సంక్షేమంపై సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. పోలీసుశాఖ నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలందిస్తామని డీసీపీ బాసీన్‌రెడ్డి తెలిపారు. సమావేశాన్ని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సంపూర్ణ, సభ్యులు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినికి బంగారు పతకం

వైద్య విద్యార్థినిని అభినందిస్తున్న సూపరింటెండెంట్ ప్రతిమారాజ్

ఖలీల్‌వాడి, అక్టోబర్ 22: ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ 4వ సంవత్సరం చదువుతున్న ఎన్.లావణ్య 2024 ఫిబ్రవరి లో నిర్వహించిన పరీక్షల్లో తెలంగాణ కేఎన్‌ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌లో ఈఎన్‌టీ విభాగంలో మొదటి స్థానాన్ని సాధించి బంగారు పతకాన్ని అందుకుంది. హైదరాబాద్‌లో ఈనెల 20న నిర్వహించిన సౌత్ జోన్ ఏవోఐ(ఈఎన్‌టీ) సదస్సులో ఆమెకు పతకాన్ని అందించారు. విద్యార్థినిని మంగళవారం పలువురు అభినందించారు. జీజీహెచ్ విద్యార్థినికి రాష్ట్రంలోనే మొదటి సారిగా బంగారు పతకం రావడం గర్వంగా ఉందని నిజామాబాద్ జీజీహె సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ అన్నారు. డాక్టర్ హరీశ్ స్వామి, ఇన్‌చార్జి విభాగాధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కాత్యాయిని, అసిస్టెంట్ ప్రొఫెసర్ పాల్గొన్నారు.

కుమ్రంభీమ్‌కు ఘన నివాళి

మానిక్‌బండార్‌లో కుమ్రంభీమ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆర్మూర్‌టౌన్/మాక్లూర్/సారంగాపూర్/డిచ్‌పల్లి/సిరికొండ, అక్టోబర్ 22 : కుమ్రంభీమ్ జయంతిని జిల్లాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్ మండలంలోని చేపూర్ గ్రామంలో ఆదివాసీ నాయక్‌పోడ్ సేవా సంఘం అధ్యక్షుడు గిరీశ్, భూమన్న ఆధ్వర్యంలో కుమ్రంభీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ సంఘం సభ్యులు పాల్గొన్నారు. మాక్లూర్ మండలంలోని మానిక్‌బండార్‌లో కుమ్రంభీమ్ జయంతిని నాయక్‌పోడ్ కులస్తులు నిర్వహించారు. ఆసంఘం మండల ప్రధాన కార్యదర్శి ఆకుల రవి తదితరులు పాల్గొన్నారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్లారం గ్రామంలో నాయక్‌పోడ్ సంఘం ఆధ్వర్యంలో కుమ్రంభీమ్ జయంతి నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, సంఘం నాయకులు కుమ్రంభీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండూర్‌లో కుమ్రంభీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆ సంఘం నాయకులు నివాళులర్పించారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట కుమ్రంభీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ నాయక్ పోడ్ నాయకులు వాసరి సాయినాథ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. సిరికొండలోని సత్యశోధక్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య ఉపాధ్యాయులతో కలిసి కుమ్రంభీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎల్లమ్మ ఆలయంలో మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ పూజలు

ధర్పల్లి, అక్టోబర్ 22: మండల కేంద్రంలోని భీమ్‌గల్ రోడ్డులో ఉన్న రేణుకా మాత ఎల్లమ్మ ఆలయంలో మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వార్షికోత్సవాల్లో ఆయన పాల్గొని అమ్మవారికి సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట రైతుబంధు సమితి జిల్లా మాజీ సభ్యుడు, మాజీ మండల కన్వీనర్ పీసు రాజ్‌పాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, నాయకులు, గౌడ సంఘం సభ్యులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మోపాల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఖలీల్‌వాడి(మోపాల్)/డిచ్‌పల్లి/సిరికొండ/మోర్తాడ్/భీమ్‌గల్/ధర్పల్లి, అక్టోబర్ 22 : మోపాల్ మండలంలోని కులాస్‌పూర్‌లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే భూపతి రెడ్డి మంగళవారం ప్రారంభించారు. కంజర గ్రామంలో 200 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంను, కులాస్‌పూర్ తండాలో గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. డిచ్‌పల్లి మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి సహకార సంఘం పరిధిలోని ఘన్‌పూర్, నడ్పల్లి తండా, దూస్‌గాం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను విండో చైర్మన్ రాంచందర్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కుమ్మరి చిన్నగంగారాం, డైరెక్టర్లు, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్, సీఈవో, అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు. భీమ్‌గల్ మండలంలోని బాబాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని కమ్మర్‌పల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య ప్రారంభించి మాట్లాడారు. మోర్తాడ్‌లో సొసైటీ చైర్మన్ కల్లెం అశోక్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. డీసీసీబీ డైరెక్టర్ మోత్కు భూమన్న, సొసైటీ ఉపాధ్యక్షుడు దడివె నవీన్, డైరెక్టర్లు , ఏవో పాల్గొన్నారు. ధర్పల్లి మండలంలోని ప్రాజెక్టు రామడుగు సొసైటీ ఆధ్వర్యంలో రామడుగు, లోలం, కేశారం తదితర గ్రామాల్లో సొసైటీ చైర్మన్ ధర్మయ్యగారి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఏవో వెంకటేశ్, సొసైటీ డైరెక్టర్లు, ఆయా గ్రామాల రైతులు, ఏఈవో పాల్గొన్నారు. సిరికొండ మండలంలోని రావుట్ల, చీమన్‌పల్లి, తాటిపల్లి గ్రామాల్లో ఐడీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్ ప్రారంభించారు.

సంక్షిప్తంగా..

- **ప్రజాపాలన కేంద్రం తనిఖీ-** కంఠేశ్వర్, అక్టోబర్ 22: జిల్లా కేంద్రంలోని గోల్ హనుమాన్ ఆలయం వద్ద ఉన్న జోన్-2లోని ప్రజాపాలన కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ మకరంద్ మంగళవారం తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.
- **హెల్త్ సెంటర్..-**ఇందల్వాయి, అక్టోబర్ 22: స్థానిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా ఉప వైద్యారోగ్యశాఖ అధికారిణి అంజన మంగళవారం తనిఖీ చేశారు. అమ్మ ఒడ్డిలో భాగంగా ప్రతిగర్భిణీకి రక్త పరీక్ష నిర్వహించాలని ల్యాబ్ టెక్నీషియన్‌ను ఆదేశించారు. ఆమె వెంట వైద్యాధికారి సంతోష్, ఆరోగ్య విస్తరణాధికారి వై.శంకర్, సిబ్బంది ఉన్నారు.
- **హోన్నాజిపేట్‌లో క్షయ నిర్ధారణ పరీక్షలు -** ధర్పల్లి, అక్టోబర్ 22: హోన్నాజిపేట్ గ్రామంలో క్షయ వ్యాధి నిర్ధారణ, షుగర్ పరీక్షలు చేసినట్లు సిరికొండ మెడికల్ ఆఫీసర్ అరవింద్ మంగళవారం తెలిపారు. మొత్తం 173 మందిని పరీక్షించి, 60 మంది తెమడ శాంపిళ్లను పరీక్షకు నిజామాబాద్‌కు తరలించామన్నారు. వైద్య సిబ్బంది, జీపీ కార్యదర్శి పాల్గొన్నారు.
- **నిందితులను శిక్షించాలి-** చందూర్, అక్టోబర్ 22: దేవాలయాల్లో విగ్రహాలను ధ్వంసం చేస్తూ రాష్ట్రంలో అల్లర్లు సృష్టిస్తున్న వారిని పట్టుకుని ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో మంగళవారం హిందూ ఐక్య వేదిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాడి శెట్టి విఠల్, ప్యారం అశోక్, శివ కిరణ్, గణేశ్, సుమంత్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.
- **రేపు బంద్-** రుద్రూర్, అక్టోబర్ 22: సికింద్రబాద్‌లో దేవీ విగ్రహాలను ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ గురువారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో రుద్రూర్ బంద్‌కు పిలుపునిచ్చారు. వ్యాపారస్తులు, ఆటో డ్రైవర్లు, విద్యా సంస్థలు, వాణిజ్య, వ్యాపార సంస్థలు బంద్‌కు సహకరించాలని కోరారు.
- **చెక్‌పోస్టు వద్ద తనిఖీలు-** పొతంగల్, అక్టోబర్ 22: మండలంలోని మంజీరా నది వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును మంగళవారం సీఐ జయేశ్ రెడ్డి తనిఖీ చేశారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో అక్రమ రవాణా జరగకుండా పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.
- **నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు -** జక్రాన్‌పల్లి, అక్టోబర్ 22: నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయిస్తే కఠన చర్యలు తప్పమని మండల వ్యవసాయాధికారిణి దేవిక హెచ్చరించారు. మండల కేంద్రంలోని రైతువేదికలో విత్తన, ఎరువులు, పురుగుల మందుల వ్యాపారులతో మంగళవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు.
- **రెండు పేకాట స్థావరాలపై దాడులు-** వినాయక్‌నగర్, అక్టోబర్ 22: నగరంలోని మహాలక్ష్మీనగర్‌లోని ఓ ఇంట్లో పేకాడుతుండగా సోమవారం రాత్రి ఫోర్త్ టౌన్ ఎస్సై శ్రీకాంత్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. పేకాడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.72,470 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఆరో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. 8 మంది జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.44,850 నగదుతో పాటు ఏడు మొబైల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి, మంగళవారం వారిని కోర్టులో హాజరుపర్చారు.
- **రైతు వ్యవసాయ క్షేత్రం పరిశీలన -** కోటగిరి(పోతంగల్), అక్టోబర్ 22: కోటగిరి మండలం రాంపూర్‌లో వ్యవసాయ క్షేత్రాన్ని మంగళవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ప్రభుత్వం గతంలో భూమి కేటాయించగా ఆ భూమిని కాకుండా వేరే స్థలంలో కబ్జాలో ఉన్నాడని గ్రామస్తులు ఇటీవల ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన వచ్చి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ గంగాధర్, అధికారులు ఉన్నారు.
- **రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం -** వినాయక్‌నగర్, అక్టోబర్22: నగర శివారులోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైపాస్ రోడ్డులో సోమవారం రాత్రి ఓ వ్యక్తి రోడ్డు దాటుతున్న క్రమంలో అతివేగంగా వచ్చిన కారు ఢీ కొట్టింది. తీవ్ర గాయాలపాలైన ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. రూరల్ పోలీసులు వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని వివరాలు తెలిస్తే రూరల్ పోలీసులలో సంప్రదించాలరని ఎస్సై ఆరీఫ్ వెల్లడించారు.
- **గాండ్లపేట్ శివారులో ..**మోర్తాడ్, అక్టోబర్ 22 : గాండ్లపేట్ శివారులో పెద్దవాగు బ్రిడ్జి వద్ద సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మోర్తాడ్‌కు చెందిన కాకర్ల గోవింద్ (54) అనే వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లాకు చెందిన గోవింద్ అతని భార్య లక్ష్మి సోమవారం కూలీ కోసం మోర్తాడ్‌కు వచ్చాడు. రాత్రి కండ్లు సరిగా కనపడని గోవింద్ నడుచుకుంటూ వెళ్లగా ఈప్రమాదం జరిగింది. గాయాలపాలైన గోవింద్‌ను నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.
- **గోదావరినదిలో గల్లంతైన వ్యక్తి శవం లభ్యం-** రెంజల్, అక్టోబర్ 22 : మండలంలోని కందకుర్తి గోదావరినదిలో గల్లంతైన మాధవ్(35) శవం లభ్యమైనట్లు రెంజల్ ఎస్సై సాయన్న మంగళవారం తెలిపారు. బోధన్ పట్టణం పోస్టాఫీసు ప్రాం తానికి చెందిన మాధవ్ ఈనెల 20న భార్య పిల్లలతో కలిసి మృతి చెందిన తన అత్తమ్మ ఐదురోజుల కార్యక్రమాన్ని ముగించేందుకు గోదావరినదికి చేరుకున్నారు. స్నానం చేసేందుకు నదిలో దిగిన మాధవ్ ఈత రాకపోవడంతో నీటిలో గల్లంతైనట్లు ఎస్సై తెలిపారు. భార్య శారద ఫిర్యాదు మేరకు నదిలో గజ ఈత గాళ్ల సాయంతో గాలించగా శవం లభ్యమైందని, శవానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం బోధన్ దవాఖానకు తరలించినట్లు ఎస్సై సాయన్న తెలిపారు.
- **రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య-** వినాయక్‌నగర్/ఆర్మూర్‌టౌన్, అక్టోబర్22: సుమారు 50 ఏండ్ల వయస్సు ఉన్న వ్యక్తి అంకాపూర్ రైల్వే బ్రిడ్జి వద్ద మంగళవారం ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి, మృతదేహాని జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించిన్నట్లు వెల్లడించారు. మృతుని వివరాలు తెలిస్తే 87126-58591 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.
- **జీజీహెచ్ నుంచి బైక్ చోరీ-** వినాయక్‌నగర్, అక్టోబర్22: జిల్లా ప్రభుత్వ దవాఖానలో ఓ వ్యక్తి బైక్ చోరీకి గురైంది. బాధితుడి కథనం మేరకు.. నగరంలోని దుబ్బా ప్రాంతానికి చెందిన రాజు తన భార్యకు డయాలసిస్ చేయించేందుకు సోమవారం జిల్లా దవాఖానకు వచ్చాడు. బైక్‌ను దవాఖాన ఆవరణలో పార్క్ చేసి లోనికి వెళ్లాడు. తిరిగి వచ్చే సరికి బైక్ కనిపించలేదు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.
- **డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒకరికి జైలుశిక్ష -** వినాయక్‌నగర్/ధర్పల్లి, అక్టోబర్ 22: డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒకరికి కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ధర్పల్లి ఎస్సై రామకృష్ణ తెలిపారు. ధర్పల్లి మండలానికి చెందిన కచ్చకాయల గంగాదాస్ మద్యం సేవించి వాహనం నడుపుతూ ఇటీవల పట్టుబడ్డాడు. ఆయనకు మంగళవారం జిల్లా మెజిస్ట్రేట్ జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. జిల్లా కేంద్రంలోని నాలుగోటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం సేవించి పట్టుబడిన మోపాల్ మండలం, నర్సింగ్‌పల్లి గ్రామానికి చెందిన పి.వంశీకి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారని ఎస్సై శ్రీకాంత్ పేర్కొన్నారు.
- **పెండింగ్ బిల్లులు చెల్లించాలి-** మోర్తాడ్/ మాక్లూర్/డిచ్‌పల్లి, అక్టోబర్ 22 : పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీ బిల్లులను తక్షణమే చెల్లించాలని కోరుతూ ఉపాధ్యాయులు మంగళవారం అన్ని పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

ఎస్సారెస్పీకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

మోర్తాడ్, అక్టోబర్ 22 : శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి ఇన్‌ఫ్లో కొనసాగుతున్నది. మంగళవారం ప్రాజెక్టులోకి 26,950 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091అడుగులు(80.5టీఎంసీలు)కాగా, ప్రాజెక్ట్‌లో ప్రస్తుతం 1091అడుగుల(80.501టీఎంసీలు) నీటినిల్వ ఉన్నది. నాలుగు ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి 12,496 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. కాకతీయ కాలువకు 4వేల క్యూసెక్కులు, ఎస్కేప్‌గేట్ల ద్వారా 4వేల క్యూసెక్కులు, లక్ష్మీకాల్వకు 150 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు, వరద కాలువకు 5వేల క్యూసెక్కులు, సరస్వతీ కాలువకు 500 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

మార్కెట్ గదులకు వేలం

రెంజల్, అక్టోబర్ 22 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ మార్కెట్ గదులకు బుధవారం ఉదయం 10గంటలకు బహిరంగ వేలం నిర్వ హించనున్నట్లు గ్రామ కార్యదర్శి రాజేందర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్ అధ్యక్షతన నిర్వహించే మూడు గదుల వేలం పాటలో సర్కారు పాటలో దక్కించుకున్న వారికి రెండు సంవత్సరాల కాల పరిమితి ఉంటుందని కార్యదర్శి పేర్కొన్నారు.

జిల్లా ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా రమేశ్

ఆర్మూర్‌టౌన్, అక్టోబర్ 22 : తెలంగాణ ముదిరాజ్ మసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్ ఆర్ రమేశ్‌కు ఎంపీ ఈటెల రాజేందర్ హైదరాబాద్‌లోని స్వగృహంలో నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్‌కు నియామక పత్రం అందుకున్న ఎస్ఆర్ రమేశ్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

కేజీబీవీ విద్యార్థినికి బంగారు పతకం

ఆర్మూర్‌టౌన్, అక్టోబర్ 22 : ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థిని దివ్యశ్రీ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీల్లో బంగారు పతకం సాధించిందని పాఠశాల ఎస్‌వో గంగామణి మంగళవారం తెలిపారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌కు సన్మానం

నవీపేట, అక్టోబర్ 22 : నిజామాబాద్ నూతన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన జంగిటి రాంచందర్‌ను మంగళవారం బినోలా సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాండ్లు, తాజా మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్, గ్రామస్తులు శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. మండలంలోని బినోలా గ్రామానికి చెందిన రాంచందర్‌ను నిజామాబాద్ మారెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

ఆర్మూర్‌టౌన్, అక్టోబర్ 22 : కలకత్తాలో జూనియర్ డాక్టర్ అభయ పై హత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షిచాలని ఐఎఫ్‌టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లిలో నిరసన ప్రదర్శన చేపట్టారు. అభయకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పటేల్,వరుణా రెడ్డి, అలీంభాయ్, తదితరులు పాల్గొన్నారు.

టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

మాక్లూర్/జక్రాన్‌పల్లి/రుద్రూర్, అక్టోబర్ 22 : మాక్లూర్ మండలంలోని బొంకన్‌పల్లి గ్రామంలో మంగళవారం పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వ హించారు